



# విద్యార్థుల నమోదు పెంపే లక్ష్యంగా పనిచేయాలి

❑ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం మే 14 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీనికోసం నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాస్థాయిలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్న నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా వృక్షంతర శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక భాష మరియు గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధా ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని దీనిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నవభూమి
## జిల్లా అనుబంధం
15 మే,2025 గురువారం పేజీలు:8
www.epaper.navabhoomi.in


# అభివృద్ధి పనుల్లో అవినీతికి తావులేదు

- ❑ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- ❑ రూ.2 కోట్ల 65 లక్షల అభివృద్ధిపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన
- ❑ ముందస్తు ప్రణాళికతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం
- ❑ అభివృద్ధి నిధుల కేటాయింపులో వివక్షకు తావివ్వం
- ❑ ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో నియోజకవర్గం ఆదర్శం



**పాల్వంచ మే 14 నవభూమి ప్రతినిది:** నియోజవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మంచి కంటి నగర్, పాలకోయ తండా, నవభారత్, జగ్గు తండా, గోవర్ధనగిరి కాలనీ, కొమ్ముగూడెం గొల్లగూడెం, సీతారామపట్నం, ప్రియదర్శిని కాలనీలో రూ: 2 కోట్ల 65 లక్షల నిధులతో సీసీ రోడ్డు లు, సీసీ డ్రైన్ ల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో నియోజవర్గని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. బస్తీలు, గ్రామాల అభివృద్ధికి నిధుల కేటాయింపులో వివక్షకు తావివ్వని నియోజకవర్గం లో ప్రతి బస్తీలో, గ్రామంలో రోడ్లు డ్రైన్ లు నిర్మించి తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రారంభ మైన పనులను పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని, నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని అన్నారు. గడిచిన ఏడాది కాలంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు, పారిశుధ్య సమస్య పరిస్కారానికి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణపనులు శరవేంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజల ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, డీ సుధాకర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు, చెరుకూరి శేఖర్, మన్నెం వెంకన్న, వల్లపు యాకయ్య, గౌస్, రెహమాన్, కరీం, అహ్మద్ జానీ, కొత్త సురేష్, బిక్కులాల్, బీవీ సత్యనారాయణ, జకరయ్య, మాజీ సర్పంచ్ భూక్యా విజయ కుమార్, వేములపల్లి రాజశేఖర్, ఆదినారాయణ, రాజేష్, జిలానీ, శంకర్ నాయక్, రవి, రాంబాబు, బాలు, కుమార్, ప్రసాద్, తంతానపల్లి వెంకన్న, జలీల్, పైడిపల్లి దుర్గా మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, రాందాస్, ఉపేందర్, సిపిఎం జిల్లా నాయకులు అన్నారపు సత్యనారాయణ, దొడ్డ రవి, తులసీరామ్, కే సత్య, పాల్వంచ సిఐ, ఎస్సై, ఎలక్ట్రికల్ ఏడి, మిషన్ భగీరథ ఏడి, పట్టణ మండల ఆర్ఐ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# కోట్ల రూపాయలఅభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన

**ఎర్రుపాలెం, నవభూమి, మే14:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.బుధవారం మండలంలో పర్యటించి సుమారు 31 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనకార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో మండల కేంద్రమైన ఎర్రుపాలెం నందు 22 కోట్ల రూపాయలతో 50 పడకల ప్రభుత్వ హాస్పటల్ నిర్మాణానికి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిధిలోని కండ్రిక గ్రామం నుండి పెద్ద గోపవరం గ్రామం వరకు 2 కోట్ల 62 లక్షలు రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన,బనిగండ్లపాడుగ్రామం నుండి బంజర గ్రామం వరకు 5 కోట్ల 74 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు




సుధాకరరెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారునరసింహారావు, నాయకు లు కడియం శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయి ల్,శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు,బొగ్గుల గోవర్ధనరెడ్డి,తల్లపు రెడ్డి నాగిరెడ్డి,మూల్పూరి శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణరావు,రాజీవ్ గాంధీ,బాబు రావు,దేవరకొండ శ్రీను,పంబి సాంబశివ రావు,శీలం వెంకట రామిరెడ్డి,అక్కిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడిగా పాలమూరి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీహరి ఎన్నిక







**ఇల్లెందు మే 14 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు నియోజకవర్గం ఇల్లందు పట్టణం తెలుగుదేశం పార్టీ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఇమామ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ అధ్యక్షునిగా పాలమురి బాలకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులుగా దాసరి గోపాలకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శిగా దేశావత్ శ్రీహరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీకి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని అన్నారు. నారా చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని తెలంగాణలో బలోపేతం అవుతుందని, తెలుగుదేశం పార్టీ తెలంగాణలో తిరుగులేని పార్టీగా నిలిచిపోతుందని అన్నారు. ప్రతి కార్యకర్తను కలుపుకుపోయి ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ తరఫున పోరాటం చేస్తామని అన్నారు.

## వికసించిన విద్యా కుసుమం నంబూరి మేఘన



**చింతకాని, నవభూమి, మే 14:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన నంబూరి మేఘన( సి బి ఎస్ సి) ఖమ్మం న్యూ ఈరా పబ్లిక్ స్కూల్ పదో తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. 500 గాను 470 మార్కులు సాధించి పందిళ్ళపల్లి గ్రామానికి ఆదర్శంగా నిలిచింది. పదిలో అద్భుత ప్రతిప కనపరిచిన నంబూరు మేఘనకు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు, తన తండ్రి నంబూరు జనార్దన్ రావు ప్రోత్సాహంతోటే పట్టుదలతో చదివానని విద్యార్థి మేఘన తన అభిప్రాయం తెలియజేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, చల్ల భద్ర రెడ్డి లింగం రంగారావు, ఇనుకుల్ల దివాకర్ రెడ్డి, తాళ్లూరి నాగరాజు, ఈర్ల బ్రహ్మయ్య, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగం రాంబాబు అభినందనలు తెలిపారు

# అందాల పోటీలను వ్యతిరేకించడం నేరమా?

- అక్రమంగా అరెస్టు చేసిన మహిళా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలి
- పిఓడబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ

**గుండాల మే 14 నవభూమి:** ప్రగతిశీల మహిళా సంఘం ( పిఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో మంగళవారం గుండాల మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు యదలపల్లి సావిత్రి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న అందాల పోటీల ఫలితంగా రాష్ట్ర ప్రతిష్ట పెరుగుతుందని, రాష్ట్ర ప్రఖ్యాతి చాటవచ్చని మహిళల ఆత్మగౌరవం పెరుగుతుందని మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారు. కానీ వాస్తవానికి మహిళల్ని అందాల పోటీల పేరుతో ఒక మార్కెట్లో వస్తువుగా ప్రదర్శించడం తప్ప మరొకటి కాదని,ఈ అందాల పోటీలకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని ఖర్చు చేస్తుంది కానీ, ఈరోజు మహిళలు భద్రత లేక ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక సరైన వైద్య సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో మహిళలకు సంబంధించి సమాన పనికి సమాన వేతన చట్టం ఇంకా మహిళా సంక్షేమ చట్టాలు అనేకం ఉన్నాయి. వాటి అమలుపట్ల మహిళల అభివృద్ధి పట్ల దృష్టి పెట్టకుండా అందాల పోటీలు నిర్వహించి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చి పెట్టడం తప్ప మరొకటి కాదని వారన్నారు. మహిళలకు ఉన్న సమస్యలపై దృష్టి పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా స్త్రీల శరీరాలను కొలతలు వేసి ఆత్మగౌరవం పెరుగుతుందని పాలకులు మాట్లాడే విషయాలను అందరూ వ్యతిరేకించాలని, నిరసించాలని వారన్నారు. అందాల పోటీలను వ్యతిరేకిస్తూ అన్ని మహిళా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేసినందుకు వారి పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించి అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని, ఈ అరెస్టులను ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు తీవ్రంగా ఖండించాలని వారన్నారు. ఈ సమావేశంలో పిఓడబ్ల్యూ జిల్లా నాయకులు కోరం ముత్తక్క, ఈసం విజయ కుమారి, కల్తీ సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నిధుల దుర్వినియోగంపై కేంద్రానికి ఫిర్యాదు

- శ్వేత పత్రం విడుదల చేయాలంటున్న బిజెపి నేతలు



**సత్తుపల్లి, నవభూమి, మే 14 :** సింగరేణి పిఓ ఆధీనంలో ఉన్న నిధుల దుర్వినియోగంపై శ్వేత పత్రం విడుదల చేయాలని లేని పక్షంలో కేంద్ర బొగ్గు గల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామంటున్న బిజెపి నాయకులు. బిజెపి పట్టణ అధ్యక్షులు బానోత్ విజయ్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు మాట్లాడుతూ సత్తుపల్లి సింగరేణిలో నిధుల దుర్వినియోగం జరుగుతోందన్నారు. సింగరేణి నిధులు పక్కదారి పడుతున్నాయనే అనుమానం ఆయన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ సత్తుపల్లిలో ఎవరి జేబులు నింపేందుకు ఇటువంటి నిర్ణయం తీసుకుంటుందో అర్థం కావడం లేదన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి మాట్లాడుతూ వ్యవసాయ గిడ్డంగుల నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ లకు సింగరేణి నిధులు కేటాయించిందన్నారు. ఆ నిధులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో మున్సిపాలిటీ పరిధిలో నీ రాజీవ్ నగర్ కాలనీ క్రీడా ప్రాంగణం లో గిడ్డంగి నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిసిందన్నారు. శుభకార్యాలు నిర్వహించుకునేందుకు కళ్యాణ మండపం నిర్మాణం చేపడుతున్నామంటూ స్థానిక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సింగరేణి నిధులు మంజూరు తో పాటు నిర్మాణ పర్యవేక్షణ బాధ్యత కూడా సింగరేణి పైనే ఉంటుందన్నారు. ఒక్క రైతు కూడా లేని రాజీవ్ నగర్ ప్రాంతంలో గోడౌన్ నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించటం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. సింగరేణి పిఓ వెంటనే రాజీవ్ నగర్ 7 వార్డు పేరు మీద ఫంక్షన్ హాల్ మంజూరు అయిందా లేక కొత్తూరు గ్రామపంచాయతీ పేరుతో వ్యవసాయ గిడ్డంగి నిర్మాణం మంజు రైందా అనే విషయం వెల్లడించాలన్నారు. సింగరేణి నిధుల దారి మళ్లింపు నిధులు దుర్వినియోగంపై బిజెపి జాతీయ నాయకులు పొంగలేటి సుధాకర్ రెడ్డి ద్వారా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. నిధులు దుర్వినియోగం పై విచారణ చేపట్టాలని మెమోరాండం ఇవ్వనున్నామన్నారు. ఇప్పటికే స్థానిక యువత క్రీడా ప్రాంగణంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి శివ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు ఆచంట సుబ్రహ్మణ్యం, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కమిషనర్‌కు పలు ప్రధాన సమస్యలపై వినతి

**పాల్వంచ టౌన్ మే 14 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు కల్వర్టులు, సైడ్ కాలువలలో మురికి నీరు పేరుకుపోవడం, మిషన్ భగీరథ పైప్ లైన్, వీధి దీపాలు ఇతర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి గత సంవత్సరం క్రితం బాపూజీ నగర్ లో రెండు కల్వర్టులకు నిధులు విడుదల అయినప్పటికీ కూడా నిర్మించలేదని ప్రజలు ఈ విషయమై ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని,ఈ సమస్యని కలెక్టర్ దృష్టికి కూడా గతంలో తీసుకెళ్లామని చెప్పారు. అదేవిధంగా రజనా కాన్వెంట్, పక్కన హమాలిని కాలనీ నుండి వనమా కాలనీ వెళ్లే ప్రధానం రోడ్డు నిర్మాణం కోసం గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ కూడా రోడ్డు నిర్మించలేదని పలు ఏరియాలో కాలువలు లేక రోడ్ల పైకి మురుగునీరు చేరి ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని కొత్తగా ఏర్పాటు చేసినటువంటి వీధి దీపాలు కొన్ని ప్రాంతాల్లో పనిచేయట్లేదు అని మిషన్ భగీరథ పైప్ లైన్ పూర్తయి ఏళ్ళు గడుస్తున్నా ప్రశాంత్ నగర్ హమాలీ కాలనీ, వెంగళరావు కాలనీ, ఇంకా కాలనీలకు కలెక్షన్ ఇవ్వలేదని, ఈ సమస్యలన్నిటిని సకాలంలో పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది కలవకుండా చూడాలని సమస్యలనుఆయన వివరించారు.



అనంతరం వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సుజాత సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టా బాబురావు, బిఆర్ఎస్వి సభ్యులు దీపక్, మోహన్ వలి అజ్జు శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో గాయపడి చికిత్సపొందుతూ ఇద్దరి మృతి..!

**పెనుబల్లి, నవభూమి, మే 14:** రెండు వేర్వేరు ప్రమాదాలలో గాయపడి చికిత్స పొందుతూ ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో వి ఎం బంజర్ పోలీస్ లుబుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. ఇందుకు సంబందించిన వివరాలప్రకారం గత నెల 24 న కల్లూరు మండలం రఘునాథగూడెం కు చెందిన రామిశెట్టి రామారావు (45) టేకులపల్లిలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని కాటా వేసి ఇంటికి వెళ్తున్న క్రమంలోతన ద్విచక్ర వాహనాన్ని రోడ్ ఎక్కిస్తుండగా అదుపుతప్పి కింద పడిపోయిన ఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. పెనుబల్లి ప్రభుత్వవైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎం జి ఎం ఆసుపత్రి కి తరలించి చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడి సోదరుడు కృష్ణయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్లు తెలిపారు. లింగగూడెం గ్రామానికి చెందిన గరిక నాగయ్య అనే వృద్ధుడు మంచంపై పడుకుని బీడీ వెలిగించుకుని అగ్గిపుల్లను విసర గా అది తాను పడుకున్న మంచం పైనే పడి దిండు, దుప్పటి కాలి ఆ మంటలకు నాగయ్య శరీరం కొంత కాలింది. నాగయ్య కేకలు వేయడంతో కుమారుడు శ్రీనివాసరావు వచ్చి మంటలను ఆర్పి పెనుబల్లి ప్రభుత్వవైద్యశాలకు తీసుకొని వచ్చి ఖమ్మం వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతున్న నాగయ్య మంగళవారం మృతి చెందినట్లు కుమారుడు పిర్యాదు చేయడంతో వి.ఎం.బంజర్ పోలీస్లు బుధవారం కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు

## ఘనంగా కాంగ్రెస్ నాయకులు వెంకటాచారి జన్మదిన వేడుకలు





**పాల్వంచ మే 14 నవభూమి ప్రతినిది:** మునిసిపాలిటీ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ నివాసి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి జన్మదిన సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ కాలనీలోని కాపర్తి స్వగృహంలో ఆయన చే కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, మాలోతు కోటి నాయక్, బోలిశెట్టి సాంబయ్య, జొన్నాడ కృష్ణ, రామచంద్రారెడ్డి, కే వెంకన్న, మస్నా శ్రీనివాసరావు, కామాచారి,రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## మరీదు కిన్షుక్‌ను ఆశీర్వదించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంబాబు



**చింతకాని, నవభూమి, మే 14:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన మరీదు కృష్ణవంశీ- శ్రావణి దంపతుల కుమారుడు కిన్షుక్ నామకరణోత్సవానికి చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరైనారు. మంగళవారం మండల పరిధిలోని కోడుమూరు ఫంక్షన్ హాల్ లో జరిగిన నామకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం తోపాటు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు అలవాల వెంకట నరసయ్య, నెట్టెం గోపి మెట్టు శివ, మెట్టు సుమశ్రీ, మరీదు మంజుల తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత: కేసు నమోదు

**జూలురుపాడు, మే 14 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని బేతాళపాడు గ్రామ పంచాయతీకి చెందిన ఆంగోతు సక్రు,కోరం నానయ్య,బల్లెం రంగయ్య అను ట్రాక్టర్ యాజమానులు తమ డ్రైవర్ లైన బానోతు బిక్కు, బానోతు నిఖిల్, సోడే వెంకన్న లతో కలిసి బేతాళ పాడు గ్రామ శివారును గల పెద్ద వాగులో నుండి కూలీల ద్వారా ఇసుకను ట్రాక్టర్లలలో నింపుతుండగా జూలూరుపాడు పోలీసులు మెరుపు దాడి చేసి రెండు ఇసుకతో లోడ్ చేసినటువంటి ట్రాక్టర్ లను ఇసుక లోడ్ చేయడానికి రెడీగా ఉన్న మరో ట్రాక్టర్ ను పంచుల సమక్షంలో స్వాధీనపరుచుకొని వాహన యజమానులు,డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి తెలిపారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

■ **పాండవుల రామనాథం**




**బూర్గంపాడు మే 14 నవభూమి:** మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం మరియు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బయ్యా రాము అన్నారు. బుధవారం బూర్గంపాడు మండల సెంటర్లో సమ్మె పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగినది. సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ వెంటనే ఆపాలని ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను అన్ని రంగాల కార్మికులు ప్రజలు సమ్మెలో ముందుండి సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. కార్మిక చట్టాలను కాపాడుకొనుటకు అన్ని రంగాల ప్రజా సంఘాలు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బయ్యారా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ కార్మికులకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఉపాధి కార్మికులకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ మే 20 న జరిగే సమ్మెకు వ్యవసాయ కార్మికులు రైతులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు రాయల వెంకటేశ్వర్లు సిఐటియు కో కన్వీనర్ గుంటుక కృష్ణ, కంత్రి ప్రతాప్, పెయింటింగ్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ఎస్ శ్రీను, అమాలి సంఘం పంచాయతీ కార్మికులు కేసు పాక రాంబాబు, మందకృష్ణ, కావాలా శంకర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆడబిడ్డ ఇంటికి బంగారం: కలెక్టర్ ముజమిల్ ఖాన్



**ఎర్రుపాలెం,నవభూమి, మే 14:** మండల పరిధిలోని పెద్దగోపవరం గ్రామంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని మధిర ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని ఎర్రుపాలెం మండలంలో పెద్ద గోపవరం గ్రామంలో మా ఇంటి మణిద్వీపం కార్యక్రమాన్ని ఏసి డిపిఓ కృష్ణ శ్రీ ఆధ్వర్యంలో సిబ్బంది కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లఅంటే సమాజంలో అన్ని రంగాలలో పనిచేసే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు.ఆడబిడ్డ పుడితే ఇంటికి బంగారమని అన్నారు. ఈరోజు ఆడపిల్లలు అన్ని రంగాల్లో తమ శక్తి సామర్థ్యాలతో దూసుకుపోతున్నారని తెలిపారు.మగ పిల్లలకు సమానంగా ఆడపిల్లలు కూడా చదివి ఉన్నత స్థాయికి ఎదిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.పెద్దగోపవరం గ్రామానికి చెందిన గూడూరి కోటేశ్వరి లక్ష్మీనారాయణ రెడ్డి లకు కుమార్తె పుట్టింది.జిల్లాలో కలెక్టర్ ముజామిల్ ఖాన్ ప్రవేశపెట్టిన మా పాప మా ఇంటికి మణిదీపం కార్యక్రమం జిల్లాలో ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి బుధవారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏసిడి పిఓ కృష్ణ శ్రీ తెలిపారు.ఆడపిల్లను పుట్టనిద్దాం, పెరగనిద్దాం,అన్ని రంగాల్లో ముందు నిలుపుదామని కలెక్టర్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ఆయన స్వీట్ బాక్స్ పండ్లు ఇచ్చి శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ రామ్ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్వో కళావతి భాయి,ఎంపీడీవో సురేందర్,ఐసిడిఎస్ ఎసిడిపిఓ కృష్ణ శ్రీ, సూపర్వైజర్లు టీ సరిత, మధులత,సునీత, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు

# సింగరేణి పాఠశాల కళ్యాణిఖని, మందమర్రి స్వర్ణోత్సవాల లోగో ఆవిష్కరణ

■ **సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం**




**కొత్తగూడెం మే 14 నవభూమి ప్రతినిధి:** 1975 వ సంవత్సరం జూన్ నెలలో ప్రారంభమైన సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కళ్యాణిఖనీ ఈ సంవత్సరం 2025 జూన్ నాటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నది.ఈ పాఠశాలలో ఇప్పటివరకు సుమారు 40 వేలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసించి దేశ విదేశాలలో అనేక హెూదాల్లో స్థిరపడ్డారు. సింగరేణి సంస్థలో అనేకమంది విద్యార్థులు ఉన్నతాధికారులుగా సేవలందిస్తున్నారు.ఈ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు,పది ఎకరాల స్థలంలో విశాలమైన ఆట స్థలము, చక్కటి త్రాగునీరు సౌకర్యము,ఉచిత మధ్యాహ్న భోజనం ప్రభుత్వం, వారిచే అందిస్తున్న ఉచిత పుస్తకాలు, దుస్తులు అనేక వసతులతో కూడిన సైన్స్ ల్యాబ్, డిజిటల్ ల్యాబ్, లైబ్రరీ, చక్కటి వసతులతో కూడిన టాయిలెట్స్ ఈ పాఠశాల ప్రత్యేకతలు. ఈ పాఠశాల 2025 జూన్ నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో స్వర్ణోత్సవాలను జరుపుకోనున్న నేపథ్యంలో పాఠశాల స్వర్ణోత్సవాల లోగోను సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ముఖ్యఅతిథిగా విచ్చేసి లోగోను మీదుగా ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్యనారాయణ,డైరెక్టర్ (పా) సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్, వెంకటేశ్వర్లు, సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి సునీల్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠశాల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం డైరెక్టర్ (పా) మాట్లాడుతూ పాఠశాల కరస్పాండెంట్ ఎస్ శ్యాంసుందర్ ని హెడ్మాస్టర్ జే పురుషోత్తం ని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యుత్ చార్జీల కేసు కొట్టివేత



**బూర్గంపాడు మే 14 నవభూమి:** విద్యుత్తు చార్జీలు ప్రజల పైన భారాలు మోపొద్దని పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని 2017లో సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దిష్టిబొమ్మని దగ్ధం చేసాం, ఆనాడు సిపిఎం పార్టీ నాయకులపై కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టటం వల్ల బుధవారం భద్రాచలం కోర్టు కేసు కొట్టేయడం జరిగింది. ఎన్ని కేసులు పెట్టిన ఎంత ఇబ్బంది పెట్టిన ప్రజల తరఫున నిరంతరం సిపిఎం పార్టీ పోరాడుతుందని ప్రజల తరఫున ఉంటుందని, ప్రజలకి అండగా ఉంటామని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కేసులో ఉన్న సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్ కె అబిదా, కనకం వెంకటేశ్వర్లు, ఎస్ కె హుస్సేన్, బత్తుల గోపాలరావు, మల్లి కృష్ణ పాల్గొన్నారు

## సోదర భావంతో బక్రీద్ జరుపుకోవాలి



**మణుగూరు మే 14 నవభూమి ప్రతినిధి:** మణుగూరులో బక్రీద్ పండుగ నేపద్యంలో మణుగూరు, అశ్వాపురం, పినపాక, ముస్లిం హిందువులు పలు పార్టీ నాయకులతో డి.ఎస్.పి రవీందర్ రెడ్డి బుధవారం డీఎస్పీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హిందూ ముస్లిం ఐక్యత సోదర భావంతో ప్రశాంతంగా ఈ బక్రీద్ పండుగ జరుపుకోవాలని, డీఎస్పీ రవీందర్ రెడ్డి అందరికి సూచనలు చేశారు. బక్రీద్ పండగ నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి గోవులని తరలిస్తే మాకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు ఎక్కడైనా సమస్యలు తలెత్తితే పోలీసుని సంప్రదించాలని డి.ఎస్.పి కోరారు. ఈ సమావేశంలో పినపాక ఈ బయ్యారం అశ్వాపురం సిఐ లు వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డి, మణుగూరు ఎస్సై మేడ ప్రసాద్, అశ్వాపురం ఎస్ఐ మధు ప్రసాద్ లు పాల్గొన్నారు

## ముత్తినేని కుటుంబానికి నామా పరామర్శ



**కొత్తగూడెం మే 14 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణం దమ్మపేట రోడ్డు సెంటర్లో ముత్తినేని శ్రీనివాసరావు తండ్రి నాగేశ్వరరావు ఇటీవల మరణించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు బుధవారం వారి స్వగృహానికి వెళ్లి ముత్తినేని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నామ వెంట తాళ్లూరు జీవన్ కుమార్, పాల్వంచ టౌన్, రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు గౌడ్, పూసల విశ్వనాథం, వైరా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాదరావు, మహిళా నాయకురాలు సింధు తపస్వి తదితరులు వున్నారు

# పింఛన్, రేషన్ కార్డులకై సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన

■ కార్పోరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన సిపిఐ








**ఖమ్మం, నవభూమి మే 14:** సంపద పెంచి పేదలకు పంచుతామని చెబుతున్న ప్రభుత్వం ముందుగా సంక్షేమ పథకాలను పేదలందరికీ వర్తింపజేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల -అమలులో రాజకీయ వివక్ష తగదని ఆయన హితవు పలికారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని సమస్యలు -పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం కార్పోరేషన్ కార్యాలయాన్ని -ముట్టడించారు. అంతకు ముందు ప్రదర్శన నిర్వహించారు. కార్పోరేషన్ కార్యాలయంలో చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులకు సిపిఐ కార్యకర్తలకు నడుమ తోపులాట జరిగింది. గేట్లు ఎక్కి లోపలకు వెళ్లేందుకు -ప్రయత్నించిన సిపిఐ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీనితో సిపిఐ కార్యకర్తలు కార్యాలయం ముందు -బైఠాయించారు. ఆందోళనకారులను ఉద్దేశించి దండి సురేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ -వైఫల్యం కనిపిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు ఇతరత్రా వ్యవహారాల్లో రాజకీయ జోక్యం పెరిగిందని ప్రజలు గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారని ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన చేయాల్సిన -అవసరం ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను అధికార పార్టీ నాయకులకే ఇండ్లను కేటాయించడం ఏ -మేరకు సమాంజసమని ఆయన ప్రశ్నించారు. పట్టణంలో అనేక ఏళ్లుగా రెక్కల కష్టంపై ఆధారపడి జీవిస్తున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు. పదేళ్లుగా పింఛన్కు, కొత్త రేషన్ కార్డులకు ప్రజలు -నోచుకోలేదని వెంటనే అర్హులైన పేదలందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు అందించాలని సురేష్ డిమాండ్ చేశారు. రెండు దశాబ్దాలుగా పట్టణీకరణ వేగం పుంజుకుందని వ్యవసాయ రంగ సంక్షోభం కారణంగా ప్రజలు జీవనాధారం కోసం పట్టణాలకు వచ్చారని దీనితో మౌలిక వసతుల కల్పన జరగాల్సి ఉందన్నారు. ఖమ్మం కార్పోరేషన్కు -సంబంధించి విలీన గ్రామ పంచాయతీల్లో అభివృద్ధికి నోచుకోవడం లేదని పలు సమస్యలు అపరిష్కృతంగా -ఉన్నాయని సురేష్ తెలిపారు. అపరిష్కృత సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని గతంలో పలు మార్లు వినతి పత్రాలు సమర్పించామని అయిన ఫలితం లేకపోవడంతో కార్యాలయ ముట్టడికి నగర సమితి ఆధ్వర్యంలో పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. నగరంలో నివసిస్తున్న పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు

సంక్షేమ పథకాల అమలును వివక్షకు తావులేనివిధంగా పేదలకు అందించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అందించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని -ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ, పట్టణ పేదల నుంచి ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులకు ఇంత వరకు -మోక్షం కలుగలేదని సురేష్ ఆరోపించారు. దరఖాస్తులను సరైన రీతిలో గుర్తించక మరోసారి దరఖాస్తులు కోరారని అయిన పేదలకు ఫలితం దక్కలేదన్నారు. అద్దెలు భారంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో -నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సురేష్ తెలిపారు. వితంతువు, వృద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోని పక్షంలో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని -ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, శింగు నర్సింహారావు, పోటు కళావతి, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, తోట రామాంజనేయులు. మేకల శ్రీనివాసరావు, నగర సహాయ కార్యదర్శులు పగడాల మల్లేష్, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు బండి సత్యం, లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, వరదా నర్సింహారావు, కృష్ణమూర్తి, యాకూబ్, నానబాల రామకృష్ణ, శ్రావణ్, బోడా వీరన్న, చానా, జాకీర్, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సేవలు వెలకట్టలేనివి

■ జిల్లా సంక్షేమ అధికారి లెనినా





**కొత్తగూడెం మే 14 నవభూమి ప్రతినిధి:** గృహిణిగా, ఉద్యోగినులు గా మహిళల సేవలు వెలకట్టలేనివని జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా అన్నారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతి నగర్ అంగన్వాడీ కేంద్రంలో ఇటీవల పదవీ విరమణ చేసిన సీడీపీఓ కనకదుర్గ, హెడ్ మాస్టర్ మేకల జ్యోతి రాణి,రేగళ్ళ అంగన్వాడీ టీచర్ రమాదేవి లకు ఐసిడిఎస్ లక్ష్మీదేవిపల్లి సెక్టార్ -1 ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బి డబ్ల్యు ఓ స్వర్ణ లత లెనినా మాట్లాడుతూ... పదవీ విరమణ చేసిసన్మానం పొందిన ముగ్గురు మహిళా ఉద్యోగుల సేవలు సమాజంలో ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తాయి అన్నారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక చొరవ తీసుకుని కొత్త కరెంట్ మీటర్లు, వైరింగ్,లైట్లు,ఫ్యాన్ల తో కూడిన విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారని చెప్పారు.పాల్వంచ సీడీపీఓ లక్ష్మి ప్రసన్న గౌరవ అతిథిగా పాల్గొన్నారు. సూపర్ వైజర్ .రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ వందన సమర్పణ చేశారు. అంగన్వాడీ టీచర్ లు, ఆయాలు, సిబ్బంది, సన్మాన గ్రహీతల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# స్కూల్ తెరిచే నాటికి పాఠ్య పుస్తకాలు పూర్తిస్థాయిలో అందిస్తాం

### కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం మే 14 నవభూమి ప్రతినిధి:** పాఠశాల పునః ప్రారంభానికి ముందే పాఠ్య పుస్తకాలను పూర్తిస్థాయిలో పాఠశాలలకు అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లా పాఠ్యపుస్తక గోడౌన్ పరిశీలించిన ఆయన ఇప్పటికే 70 శాతం పాఠ్యపుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయని, మిగిలినవి ఈనెల 25 లోపు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయని, చేరుకున్న వెంటనే మండలాలకు అక్కడి నుండి పాఠశాలలకు సరఫరా చేస్తామన్నారు. ఈసారి అన్ని రకాల పాఠశాలలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను మండల కేంద్రానికి చేరుస్తామని, అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆయా మండలాల మండల విద్యాశాఖ అధికారి ద్వారా పాఠ్యపుస్తకాలు అందుకోవాలని ఆదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్తకాలు పాఠశాలకు సరఫరా అయ్యే సమయానికి పాఠశాలల్లో అందుబాటులో ఉండి పాఠ్యపుస్తకాలను సంగ్రహించి పాఠశాల పునః ప్రారంభం రోజున ప్రతి విద్యార్థికి అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ, నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్ పాల్గొన్నారు

# వర్క్ అడ్జస్ట్ మెంట్ బదిలీలు రద్దు చేయాలి

### టిఎస్ యుటిఎఫ్ డిమాండ్



**పాల్వంచ టౌన్ మే 14 నవభూమి ప్రతినిధి:** నూతన విద్యా సంవత్సరంలో పైరవీల ద్వారా జరిగిన వర్క్ అడ్జస్ట్మెంట్ బదిలీలు రద్దు చేయాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కు వినతి పత్రాన్ని బుధవారం టిఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటి ఆధ్వర్యంలో అందజేశారు. రాబోయే విద్యా సంవత్సరములో 2025-26 పైరవీల ద్వారా జరిగిన డిప్యూటేషన్లను రద్దు చేయలని కోరుతూ, అవసరమైన పక్షంలో రేష్నలైజేషన్ నిబంధనల ప్రకారం వర్క్ అడ్జస్ట్మెంట్ చేయాలని , అదే మండలంలో లేదా వారి పని చేసే మండలానికి పక్క మండలంలో కానీ వర్క్ అడ్జస్ట్ చేయాలి, అంతేకానీ పైరవీల ద్వారా వారి నివాస స్థలానికి దగ్గర ప్రాంతానికి డిప్యూటేషన్ చేయరాదని, వర్క్ అడ్జస్ట్మెంట్లు పిల్లల సంఖ్య కనుగుణంగా మాత్రమే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎస్కే.పాష, అశ్వాపురం మండల ఉపాధ్యక్షులు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# 22 వ వార్డు సమస్యలు పరిష్కరించాలని జిఎంకు వినతి

**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణంలోని స్థానిక 22వ వార్డు సమస్యలు పరిష్కరించాలని పట్టణ బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు బుధవారం మందమర్రి జిఎం కు వినతిపత్రం అందజేశారు.మిషన్ భగీరథ నీళ్ల కోసం రోడ్లను తవ్వడం వలన రోడ్లు గుంతలు పడి వాహన దారుల రాకపోకలకు ఇబ్బంది గా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే వార్డు లోని వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి సమయంలో ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.

# కలెక్టర్‌నే రాంగ్ ట్రాక్ పట్టిస్తున్నారా?

- ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్ల మాటే ఫైనల్
- మణుగూరులో రైతుల నిలువు దోపిడీ
- మాటలకే పరిమితమవుతున్న అధికారుల ఆదేశాలు
- ఇబ్బంది పడుతున్న అన్నదాతలు


కలెక్టర్ గారు..
మణుగూరులో రైస్ మిల్లర్ల రైతుల దోపిడీ కాస్త చూడరా!

**మణుగూరు మే 14 నవభూమి ప్రతినిధి:** మణుగూరు లో రైస్ మిల్లర్లు జిల్లా కలెక్టర్ నే రాంగ్ ట్రాక్ పట్టిస్తున్నారా? చూస్తుంటే నిజమేనని అనిపిస్తుంది. ధాన్యం కొనుగోళ్లలో రైస్‌మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నల్లగింజ, తాలు ఉన్నదంటూ సాకులు చెబుతూ మిల్లులకు చేరిన ధాన్యంలో క్వింటాల్‌కు ఐదు కిలోల నుండి ఎనిమిది కిలోల దాకా కోతలు పెడుతూ అన్నదాతలను మోసం చేస్తున్నారు. కోతలు లేకుండా కొనాలని ప్రభుత్వం, అధికారులు చెబుతున్నా.. పట్టించుకోకుండా మేం చెప్పిందే ఫైనల్ అంటూ మిల్లర్లు రెచ్చిపోతున్నారు. పినపాక నియోజకవర్గం అంతటా మిల్లర్ల మాయాజాలంతో రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని వెనక్కి తీసుకెళ్లలేక రైతులు నష్టపోవాల్సి వస్తున్నది.

**సహకార దోపిడీ.. రైతులను ముంచేస్తున్న సంఘాలు**

పినపాక నియోజకవర్గంలోని పలు మండలాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు డీసీఎంఎస్, జీసీసీ రైతులను నిలువునా ముంచుతున్నాయి. అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాల్లో సహకార సొసైటీల వత్తాసుతోనే దోపిడీ మొదలు అయ్యి రైస్ మిల్లర్లు తాలు, తేమ పేరుతో దోచుకుంటున్నారని రైతులు ఆరోపిస్తూ దళారుల కంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ఎక్కువ దోచుకుంటున్నారన్నారు. బస్తాకు 5 కిలోల నుంచి 8 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఆరోపించారు. సొసైటీ ద్వారా ధాన్యం మిల్లుకు చేరినాక ఐదు కేజీల తారం ఒప్పందంతో రైతులకి కాటా పెట్టుకున్న తర్వాత మిల్లర్ కొర్రితోని ఎనిమిది కేజీల కింటాకి ఇస్తేనే దిగుమతి చేస్తాం అని సొసైటీ సభ్యులు రైతులను ఒప్పించిన తీరు మండలంలో కాకలరేపుతున్నాయి. ఒక క్వింటాకి ఎనిమిది కేజీలు రైతు దగ్గర నుంచి తీసుకుంటే కేజీకి 23 రూపాయలు చొప్పున 8 కేజీలకి 184 రూపాయలు రైతు నష్టపోతుంటే స్థానిక రైస్ మిల్లర్లుకి సొసైటీ వత్తాసు పలుకుతుంటే ఒక క్వింటాకే 184 రూపాయలు చొప్పున ఒక లారీ లోడు మీద ఎన్ని డబ్బులు తీసుకుంటున్నారు. అంతా ఎటు చేరుతున్నాయో ధాన్యం పంపించే కేంద్రాల సంబంధించిన సభ్యులు, అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది దీనిపై కలెక్టర్ ఏం సమాధానం చెబుతారు రాని ప్రశ్నిస్తున్న రైతులు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైస్ మిల్లర్ల ఆగడాలని స్వస్థి చెప్పాలని కోరుతున్నారు. తరుగు పేరుతో దోపిడీకి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**కచ్చితంగా మిల్లింగ్ చేసేలా.. లేదా రైస్ మిల్లు లైసెన్సు రద్దు చేయాలి.**

మిల్లులు ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగించకుండా మార్కెట్లో అమ్ముకుని సొమ్ము చేసుకోవడం, ఏళ్లకేళ్లు బకాయిలు అలానే ఉండటం వంటి సమస్యలకు చెక్ పెట్టేలా.. ప్రభుత్వం ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ నిబంధన తెచ్చింది. ఈ నిబంధన వల్ల కస్టమ్ మిల్లింగ్ (సీఎంఆర్) చేయలేమంటూ మొండికేస్తున్న మిల్లర్లను దారికి తెచ్చేలా చర్యలు చేపట్టింది. ధాన్యం సేకరణ, కస్టమ్ మిల్లింగ్కు సంబంధించి... 2015, 2016లలో విడుదలైన 18, 36 జీవోలు, వాటికి సవరణ చేస్తూ 2023 అక్టోబర్లో జారీ చేసిన జీవో నంబర్ 25ను ప్రభుత్వం తెరపైకి తెచ్చింది. ఈ జీవో ప్రకారం రాష్ట్రంలోని ప్రతి రైస్ మిల్లు దాని కెపాసిటీలో కనీసం 50శాతం మేర ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని సీఎంఆర్ చేయాల్సి ఉంటుంది. లేదంటే మిల్లు లైసెన్స్ రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. దీనితో కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని దించుకోమని మిల్లర్లు మొండికేసే పరిస్థితి తప్పనుంది.

# కాబోయే వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ

**పాల్వంచ టౌన్ మే 14 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోకసభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి రంగయ్య మనమరాలు ప్రియాంక అనుదీప్ ల నిశ్చితార్థ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ నామ హాజరై కాబోయే వధువులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అలానే నామ సోదరులు నామ రామారావు, నామ సీతయ్య సతీ సమేతంగా పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. నామ తో పాటు వారి కుటుంబ సభ్యులు కమ్మ శ్రీనివాస్, మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావు, వీరయ్య, నామ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

**ముత్తినేని కుటుంబానికి నామ పరామర్శ**

పాల్వంచ పట్టణం దమ్మపేట రోడ్డుసెంటర్ లో ముత్తినేని శ్రీనివాసరావు తండ్రి నాగేశ్వరరావు ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా నామ వారి స్వగృహానికి వెళ్లి ముత్తినేని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, పాల్వంచ టౌన్, రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు గౌడ్, పూసల విశ్వనాథం, వైరా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాదరావు, మహిళా నాయకురాలు సింధు తపస్వి పాల్గొన్నారు.



# చోరికి గురైన 150 ఫోన్లు రికవరీ

- బాధితులకు అందజేసిన ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం మే 14 నవభూమి ప్రతినిధి:** జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ పోగొట్టుకున్న ఫోన్లు భాదితులకు,సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి, బుధవారం ఎస్పీ రోహిత్ రాజు అందజేశారు. గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 150 మంది భాధితులకు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలిపారు. గడిచిన ఐదు నెలల కాలంలో మొత్తం 743 మొబైల్ ఫోన్లను కనిపెట్టి భాదితులకు అందజేశామన్నారు. పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు. ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటి సెల్ ఇంచార్జి సీఐ రాము, ఎస్సై సురేష్, ఐటి సెల్ సభ్యులునవీన్, నరేష్, మహేష్, నరేన్ తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## అదనపు కలెక్టర్ వేణుగోపాల్





**కొత్తగూడెం మే 14 నవభూమి ప్రతినిధి:** ధాన్యం సేకరణలో ఎవరైనా వారి యొక్క విధులు పట్ల నిర్లక్ష్యం ఇస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ టి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రుగొండ, పాల్వంచ మండలాల్లో ధాన్యం సేకరణలో వచ్చిన ఫిర్యాదులు పై విచారణ జరిపి పాల్వంచ మండలం సోమలగూడెం, చంద్రుగొండ మండలం తుంగారం (పీ ఏ సి ఎస్) ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ధాన్యం సేకరణలో ఎటువంటి నిర్లక్ష్యం లేదా పొరపాట్లు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వారిపై కూడా చర్యలు చేపడతామన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులలో, 33 మందికి మందికి జరిమానా

**కొత్తగూడెం మే 14 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం కోర్టులో 33 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు సోమవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ పరిధిలో వాహనాలు నడుపుతుండగా ముగ్గురిని ఆపి బ్రేత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా జరిమానా విధించారు. లక్ష్మీదేవిపల్లి 11 మంది మద్యం త్రాగి వాహనాలు నడుపుచుండగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మధ్య%శీ% త్రాగినట్లు రుజువు అయింది. కోర్టులో ప్రవేశపెట్టగా నేరం ఒప్పుకొవడంతో మేజిస్ట్రేట్ జరిమానా విధించారు. పాల్వంచ టౌన్ పోలీసులు వాహన తనిఖీ చేయుచుండగా ఎనిమిది మంది వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు కొత్తగూడెం ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీ చేస్తుండగా మద్యం తాగి వాహనములు నడిపిన 11 వారు పట్టుబడ్డారు. జరిమానాలతో పాటు మొదటగా కోర్టులో హాజరైన 22 మందికి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలో మూడు గంటల పాటు సర్వీసెస్ చేయాలని ఆదేశించారు.

# వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సరస్వతి పుష్కరాల్లో నిత్యాన్నదానం

**కాటారం,మే 14 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం – కాళేశ్వరం లో త్రివేణి సంగమం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాల్లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో తేది.15/05/2025 నుండి తేది. 26/05/2025 వరకు ప్రతి రోజూ అన్న దాన కార్యక్రమం ఉంటుందని, ఉదయం 8 గంటల నుండి 11 వరకు అల్పాహారం,ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని బుధవారం రోజున నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలియజేశాడు

# ప్రజాపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు



**ఎర్రుపాలెం,నవభూమి,మే 14:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజాపాలనలో ప్రతి ఇంటికి, ప్రతిఊరికి సంక్షేమపథకాలు అందించింద ని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బుధవారం ఎర్రుపాలెంలో 50 పడకల హాస్పిటల్ నిర్మాణానికి శంకు స్థాపనచేసి అనంతరం ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కలతో సహా త్వరలో వెల్లడిస్తామని అన్నారు.ప్రతి ఒక్కరికి ఇల్లుఇస్తామని టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలు ప్రజలను మోసం చేశారని విమర్శించారు. తమ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలో ఇల్లులేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని, రైతు రుణమాఫీ ,రైతు భరోసా,రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం పథకాల ద్వారా ప్రతి ఇంటికి వేలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి ఇంటికి,ప్రతి ఊరికి ప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు లెక్కలతో సహాత్వరలో వెల్లడిస్తాం అన్నా రు.ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ నాయకులు 7 లక్షల కోట్ల అప్పులుచేసి రాష్ట్రాన్ని గాలికి వదిలే సారని అన్నారు. ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజాప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసిందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా వైద్యశాఖకు 11,600 కోట్లు ఖర్చు చేస్తు న్నామని రాబోయే రోజుల్లో వైద్య రంగా నికిమరింత నిధులు కేటాయిస్తాం అన్నారు. ప్రజాప్రభుత్వం ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఇల్లులేనివారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం అన్నారు.మొదటి సంవత్స రం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్లు నిర్మిస్తున్నామని,దీనికోసం 22,500 కోట్లు కేటాయించాం అన్నారు.అడవి హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరాగిరి జలవికాసంద్వారా ఉచితంగా బోర్లు,పంప్ సెట్లు,సోలార్ విద్యుత్తు, పామ్ ఆయిల్,అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామన్నారు.ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం స్వయం సహాయక సంఘాలకు 21 వేల కోట్ల వడ్డీలేని రుణం అందజేశా మన్నారు. రాష్ట్రంలో 90 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయని వారందరికీ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు.గతం లో పెద్ద రోగంవస్తే ఇల్లువాకిలిఅమ్ము కోవా ల్సిన పరిస్థితి ఉండేది అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పదిలక్షలకు పెంచి కొత్త చికిత్స లను రాష్ట్ర ప్రజలకు ప్రజాప్రభుత్వం అంది స్తున్న పెద్ద భరోసా అన్నారు.తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబానికి వందరోజుల పని కల్పిస్తున్నాం, అదే కుటుంబంలో పిల్లలు చదువుకునేందుకు ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తాంఅన్నారు. ఈపాఠశాలల నిర్మాణా నికి 11,600 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలి పారు. తెల్లరేషన్ కార్డు ఉన్నపిల్లలుచదు వు కుంటే వారి ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నాం అన్నారు. 500 రూపాయ లకే గ్యాస్ సిలిండర్, 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కలిగిస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్కమిషన్ ను ప్రక్షాళన చేసి ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం,మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నాం అన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువతతమ కాళ్లపై తాము నిలబడేందుకు 9,000 కోట్లతో రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రారంభించామని,జూన్ 2న మంజూరు లెటర్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా ఐదు లక్షలమంది నిరు ద్యోగ యువతీ యువకులకు ప్రయోజనం చేకూరుతుందనీ డిప్యూటీసీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ముజా మిల్ ఖాన్, ఆర్డీవో, తాసిల్దార్ ఉషా శారద, ఎంపీడీవో సురేందర్, జిల్లా వైద్యశాఖ అధికారులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ,రాయల నాగే శ్వరరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు సుధాకరరెడ్డి, బండారు నరసింహారావు, చావా రామకృష్ణ, తదితర నాయకులు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దళిత వర్గాల ఆత్మగౌరవ చిహ్నం డాక్టర్ పిడమర్తి రవి

- ■ సమానతలు లేని సమాజమే ఆయన ధ్యేయం
- ■ మాదిగ జేపీసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు



**మణుగూరు మే 14 నవభూమి ప్రతినిధి:** మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా పిడమర్తి రవి జన్మదిన వేడుకలు మూడు దశాబ్దాల ఎస్సి వర్గీకరణ పోరాటంలో 12 శాతం రిజర్వేషన్లు కోసం మొదటి నుంచి పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించి జాతికి అభివృద్ధి పలాలను అందించి, దళిత వర్గాలకు డాక్టర్ పిడమర్తి రవి ఆత్మగౌరవ చిహ్నం నిలిసారని, మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సారథి, ఉస్మానియా యూనివర్సిటీ కెరటం దళిత ముద్దుబిడ్డ, రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మాదిగ జేఏసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని బాపూజీ నగర్ లో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుమల్ రావు కేక్ కట్ చేసి డాక్టర్ పిడమర్తి రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలం డాక్టర్ పిడమర్తి రవి చేసిన పోరాట ఫలితంగానే చట్ట సభలలో వర్గీకరణ చేసి ఎస్సిల రిజర్వేషన్లు పెంపు కోసమే జరిగిందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పలాలు అందరికీ సమానంగా పంచాలి అంటూ మాదిగల న్యాయబద్ధమైన రిజర్వేషన్ల కోసం కోసం మొదటి నుంచి పట్టుబట్టిన నాయకుడు పిడమర్తి రవి



అని అన్నారు. సుప్రీంకోర్టు సైతం మాదిగల ఆవేదన, వారి స్థితిగతులు, వెనుకబాటును గుర్తించి.. ఎస్సిల రిజర్వేషన్ల అమలు పరచాలని బాధ్యతను రాష్ట్రాలకే అధికారం ఇచ్చిందని గుర్తు చేశారు.వర్గీకరణ ఉద్యమంలో 12% రిజర్వేషన్లుమాదిగలకు కేటాయించాలనే నినాదంతో రవి ఆధ్వర్యంలో పదేళ్ల కాలంలో ప్రతీ పార్లమెంటు సమావేశాల్లో జంతర్ మంతర్ వద్ద ఆందోళనలతో మాదిగల ఆవేదనను గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రతి రోడ్డులోనూ జాతి బిడ్డలు విన్పించారన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అను గుణంగా మాదిగలకు 12% రిజర్వేషన్ల కల్పన జరిగిందన్నారు. ఉపకులాల నిష్పత్తి ప్రకారం న్యాయం చేస్తేనే వర్గీకరణ ఉద్యమానికి సంపూర్ణ న్యాయం జరుగుతుందని తెలిపారు.పీడిత దళిత దీన జనుల కోసం తన జీవితమంతా అవిశ్రాంతంగా శ్రమించి, జాతి హక్కుల కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక నిర్బంధాలను, జైలు జీవితాన్ని గడిపిన ఘన చరిత్ర డాక్టర్.పిడమర్తి రవి కే దక్కిందన్నారు. ఆయన జీవితాన్ని నేటి ప్రతి జాతి బిడ్డ ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో రవి అనేక ఉన్నత పదవులు అధిరోహించాలని తిరుమలరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు గుండ్ల వెంకటేశ్వరరావు(జీవి ), డిసిసిబి మాజీ డైరెక్టర్ మాదిగ సంఘం జిల్లా నాయకులు బోయిల్ల రమణయ్య, మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు కన్నెగంటి వేణు, నాయకులు చాపల మడుగు ప్రవీణ్ కుమార్, గుగ్గిళ్ళ మధు, వేంపల్లి సతీష్, సిద్దెల కృష్ణ, మోదుగు తిరుపతి, ఉసికెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## 20న సమ్మెను జయప్రదం చేయండి

### లేబర్ కోడ్ బిల్లులు వెనక్కు తీసుకునే వరకు ఉద్యమం తీవ్రతరం చేస్తాం: సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ హెచ్చరిక





**కొత్తగూడెం మే 14 నవభూమి ప్రతినిధి:** రోనా సమయంలో 2020 లో పార్లమెంట్ లో ఏకపక్షంగా అప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికవర్గ ఉనికే ప్రశ్నార్థకం చేసిందని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో కేంద్రం బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రామకృష్ణ, రాధాకృష్ణ, శ్రీను, రవి, రాంబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఇస్మాయిల్ మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని, సాబీర్ పాషా





**కొత్తగూడెం మే 14 నవభూమి:** డివికె యూత్ సభ్యులు అలి సోదరుడు ఇస్మాయిల్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా కలసి ఇస్మాయిల్ భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్యపడవద్దని అండగ ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న, వైఎన్ఆర్ యూత్ యాండ్ర మహేష్ మరియు పాల్గొన్నారు

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### ■ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం మే 14 నవభూమి ప్రతినిధి:** రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పైలట్ ప్రాజెక్టుగా సుజాతానగర్ మండలం ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సుజాతానగర్ మండలంలోని సర్వారం, కోయగూడెం గ్రామాల్లో భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు పూర్తయ్యాక జిల్లాలోని అన్ని మండలాల్లో జూన్ మొదటి వారంలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## భట్టి విక్రమార్కను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**ఎర్రుపాలెం, నవభూమి,మే 14:** మండల కేంద్రం ఎర్రుపాలెంలో22 కోట్ల రూపాయ లతో 50 పడకల హాస్పటల్ మంజూరు చేయించి, బుధవారం శంకుస్థాపన కార్య క్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగావారు మాట్లాడు తూ ఎన్నో సంవత్సరాలుగా మండల కేంద్రంలోహాస్పటల్ నిర్మాణానికి ఎర్రు పాలెం గ్రామ ప్రజలు,మండలం ప్రజలు విజ్ఞప్తులు చేసిన ఫలితం లేకపోయిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో మండల ప్రజలు అడగానే ఆస్పటల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఈరోజు శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క కు మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మని సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్య క్రమంలోమండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ



చైర్మన్ బండారు నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, మీడియా సెల్ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణరావు, సొసైటీ అధ్యక్షులు మూల్పురి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాస రావు, ఎర్రుపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస రావు,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు నాయకులు నంద్రు జనార్ధన్, దేవరకొండ చిన్న వెంక టేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ దేవరకొండ అనిల్ కుమార్ పాల్గొని భట్టి విక్రమార్కని ఘనంగా సన్మానించారు

## నియోజకవర్గంలో నూతన మండల కమిటీలు ఏర్పాటు

### ■ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో టిడిపి : కట్రం స్వామి దొర



**అన్నపురెడ్డిపల్లి మే 14 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి అంకమ్మ తల్లి గుడి సత్రంలో, అశ్వరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కట్రం స్వామి నేతృత్వంలో బుధవారం జరిగిన, నూతన మండల కమిటీ ఎన్నికలో భాగంగా, ప్రస్తుతం మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్న పానుగంటి రామారావు ను తిరిగి మండల పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కట్రం స్వామి దొర మాట్లాడుతూ ఎక్కడ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు అధైర్య పడాల్సిన పనిలేదన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీకి మంచి భవిష్యత్తు ఉందన్నారు. అలాగే గ్రామ కమిటీల ప్రతిపాదన ఆయా గ్రామాల్లో నాయకుల అనుకూలతలను బట్టి నూతన గ్రామస్థాయి కార్యవర్గాలను కూడా ప్రతిపాదన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, అశ్వారావుపేట నియోజకవర్గ పరిశీలకులు చెరుకూరి చలపతిరావు, టిడిపి మండల అధ్యక్షులు పానుగంటి రామారావు, ప్రధాన కార్యదర్శి కుంజా వెంకట్ దొర, జవాజి భద్రం, షేక్ సుభాని, ఉకే చంటి,
పోతురాజు తిరుపతిరావు, పుల్లయ్య, బొద్దుపువ్వు అంజి, కొండేటి విజయ్, మల్లెల స్వామి, మిరియాల కృష్ణ, ఎస్.కె లాల మధు, ఎర్ర లాల మధు, మడ్డి వెంకటేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి



**గార్ల, నవభూమి,మే 14:** తీవ్రంగా వీస్తున్న ఎండలు, వడగాల్పులతో వడదెబ్బకు గురై ఉపాధి హామీ పథకం కూలీ మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పాత పోచారం గ్రామంలో బుధవారం జరిగింది. ఉపాధి హామీ పథకం కూలీలు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం పాత పోచారం గ్రామానికి చెందిన గజ్జి యాకమ్మ (55) ప్రతి రోజు లాగానే పాత పోచారం సమీపంలోని పెద్ద చెరువు లో జరుగుతున్న కూలీ పనులకు వెళ్ళింది. పనులు చేస్తూనే పని ప్రదేశం లోనే కుప్ప కూలీ పడిపోయింది. దీంతో సాటి కూలీలు హుటాహుటిన చికిత్స నిమిత్తం గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తరలిస్తుండగానే మార్గ మధ్యలోనే యాకమ్మ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు వారు తెలిపారు. వడదెబ్బ సోకి మృతి చెందిన ఉపాధి హామీ పథకం కూలీ యాకమ్మకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు

# మల్కాపురం సర్పంచ్‌కు నివాళులర్పించిన లింగం రాంబాబు



**చింతకాని, నవభూమి, మే 14:** ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, మల్కాపురం గ్రామ సర్పంచ్ అంబోజు పుల్లారావుకు చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మల్కాపురం సర్పంచ్ పుల్లారావు దశదినకర్మకు హాజరైన ఆయన మాట్లాడుతూ తన భార్య సర్పంచ్ గా పనిచేస్తూ మృతి చెందిన నేపథ్యంలో పుల్లారావు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామ అభివృద్ధి చేశారని కొనియాడారు. అనారోగ్యానికి గురైన పుల్లారావు హైదరాబాదులో చికిత్స పొందుతున్న నేపథ్యంలో స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వైద్య సేవలు అందించి లక్షా 50వేల రూపాయలు వైద్య ఖర్చుల కింద లబ్ధి చేకూర్చాలని తెలియజేశారు. చింతకాని మండలం గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్ బంధువు కావడంతో స్పందించిన మల్లు భట్టి విక్రమార్క వైద్య ఖర్చులకు చేయూతను అందించడం అభినందనీయమని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, కాంగ్రెస్ నాయకులు పెనుగొండ వెంకన్న, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు

# రూ. 40వేల చెక్కుల పంపిణీ



**పెనుబల్లి, నవభూమి, మే 14:** విద్యుత్ షాక్ తో గేదెలు మృతి చెందడంతో సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ కృషి తో మంజూరు అయిన 40 వేల రూపాయల చెక్ ను బుధవారం వి ఎం బంజర్ కాంగ్రెస్ నాయకులు బాధితుడికి అందజేశారు. రెండు సంవత్సరాలక్రితం సీతారామాపురం గ్రామానికి చెందిన రైతు చాధరసిపల్లి అంకంరావు కు చెందిన రెండు గేదెలు విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందాయి. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ అధికారులతో మాట్లాడి 40 వేల రూపాయలను మంజూరు చేపించారు. ఈ చెక్ ను కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, మేకతోట్టి కాంతయ్య, భూక్యా ప్రసాద్, వంగా వెంకటేశ్వరరావు, వంగా నిరంజన్ లు అందజేశారు

# భూ సమస్య పరిష్కారం కోసం సెల్ టవర్ ఎక్కిన యువకుడు

- రెండు గంటల పాటు ఉత్కంఠ, హైడ్రామా
- సీఐ హామీతో టవర్ దిగిన యువకుడు
- ఊపిరి పీల్చుకున్న కుటుంబ సభ్యులు





**జూలురుపాడు, మే 14 (నవభూమి ప్రతినిధి)** భూ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సెల్ టవర్ ఎక్కి హల్ చల్ చేసిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన దేవరకొండ నరసింహా రావు అనే యువకుడు బుధవారం ఆయన ఇంటికి దగ్గరలో గల సెల్ టవర్ ఎక్కి కుటుంబ సభ్యులను, పోలీసులను ఉత్కంఠ కు గురి చేశాడు. దేవరకొండ నరసింహారావు మాట్లాడుతూ గుండెపుడి రెవెన్యూ పరిధిలోని 69/అ సర్వే నెంబర్ లోని 5 ఎకరాల పట్టా భూమి తన తాత దేవరకొండ చిన్న బ్రహ్మయ్య పేరున ఉందని,ఇది కోర్టు వివాదంలో ఉన్నదని ఆరోపణలు చేశారు. ఆ భూమికి అవతలి వర్గం వారు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారని వారిని నిలువరించాలని పిర్యాదు చేయటానికి వెళ్ళిన తమను పట్టించుకోవడం లేదని నిరసన వ్యక్తం చేసే దానిలో బాగంగా సెల్ టవర్ ఎక్కినట్లు తెలిపాడు.దళిత వర్గానికి చెందిన తమ పై అగ్రవర్గానికి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

సంఘటనా స్థలానికి చేరుకున్న జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి యువకుడిని కిందికి దిగి రమ్మని నచ్చచెప్పేందుకు



ప్రయత్నించారు.సుమారు రెండు గంటల పాటు యువకుడిని దింపేందుకు విశ్వ ప్రయత్నం చేశారు.కొత్తగుడెం డి ఎస్ పి నిరసన కారునితో ఫోన్ లో మాట్లాడారు. గుమ్ము గూడిన ప్రజానీకంలో యాగంటి గణేష్ అనే వ్యక్తి ఫోన్ లో మాట్లాడి వారి కున్న స్నేహాన్ని యాది చేసి బ్రతిమాలి ఒప్పించి టవర్ దిగటానికి ప్రయత్నించాడు.ఎట్టకేలకు కిందికి దిగిన దేవరకొండ నరసింహారావు సీఐ ముందు తమ గోడును వెళ్ళ బుచ్చాడు.దేవరకొండ నరసింహారావు మాట్లాడుతూ భూవివాదం కోర్టు పరిధిలో ఉందని కేసు నడుస్తుండగానే తమకు స్టే ఆర్డర్ వచ్చిందని భూమిని దున్ని చుట్టూ ఫెన్సింగ్ వేసేందుకు పూనుకున్నారని,తమ కుటుంబీకులు అడ్డుకోబోగా పోలీస్ స్టేషన్లో తమపై అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.ఇప్పటికైనా రెవెన్యూ,పోలీస్ అధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ పోలీసులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోరని ఆధారాలు పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటారని కింది స్థాయిలో బాధితులకు న్యాయం జరగకపోతే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.దీనితో దేవరకొండ నరసింహారావు ఆందోళన విరమించాడు.కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు

# రామవరం తీరు మారకుంటే చర్యలు తప్పవు

- జీఎం శాలెం రాజు హెచ్చరిక

**రుద్రంపూర్ మే 14 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రామవరం కేవలం సంస్థ రికార్డులో మాత్రమే పేరు ఉంటూ విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగుల వల్ల సంస్థకు ఉపయోగం ఉండదని, ఉత్పత్తి లక్ష్యాలను సాధించే, రికార్డు నెలకొల్పే ఉద్యోగులు కావాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు అన్నారు. బుధవారం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ ఆర్ సి ఓ ఏ క్లబ్‌లో విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బయట నిరుద్యోగ సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు. చాలామంది సంవత్సరానికి కనీసం వంద మస్టర్ల కంటే తక్కువగా డ్యూటీలు చేస్తున్నారని, దీనివల్ల ఇటు సంస్థతో పాటు, మీ కుటుంబ సభ్యులు కూడా నష్టపోతున్న విషయాన్ని గమనించాలన్నారు. మరికొందరు ఇక్కడ డ్యూటీలకు గైర్హాజరవుతూ దుబాయ్, సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఇతర సంస్థలలో పని చేస్తున్నట్లు తెలిసిందన్నారు. ఉద్యోగం వద్దు అనుకునేవారు, ఎందుకు జాయిన్ అయ్యారని మీ వల్ల ఇంకోకరి ఉపాధి పోయిందన్నారు. సంస్థలో ఒక నెల పూర్తి డ్యూటీ చేస్తే కేవలం అలయన్స్ ద్వారా సుమారు రూ.20వేల వరకు సంస్థ చెల్లిస్తుందని, దేశంలో ఏ సంస్థలో లేనటువంటి సదుపాయాలు సింగరేణి కల్పిస్తుందని తెలిపారు. కేవలం ఏరియాలోని పీవీకే ఫైవ్ ఇంక్లైన్ లో 700 మంది విధులకు హాజరు కావలసి ఉండగా సగటున రోజుకు 342 మంది



గైర్హాజరవుతున్నారని ఇలా అయితే సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు ఎలా సాధ్యమవుతుందన్నారు. ఇప్పటికే చాలాసార్లు కౌన్సిలింగ్ ఇచ్చామని అయినా చాలా మందిలో మార్పు రావడంలేదని ఈసారి నిర్ణయం చాలా కటవుగా ఉంటుందని హెచ్చరించారు. ఏరియాలో ఈరోజు 329 మంది కౌన్సిలింగ్ ఇస్తున్నామంటే గైర్హాజరు తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటియుసి నాయకుడు గట్టయ్య, ఏజెంట్ బూర రవీందర్, పివికే మేనేజర్ శ్యాంప్రసాద్, వైద్యులు శ్రీనివాస్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ శివ కేశవులు, సీనియర్ పిఓ మురళి, సంఘమిత్ర సంక్షేమ అధికారులు షకీల్, హరీష్, గోవర్ధన్, ఖలీల్ అహ్మద్, దేవదాసు, సందీప్, కావ్య, కార్మిక నాయకుడు హుమాయిన్, చిలక రాజయ్య, ఆంజనేయులు, సేవ కోఆర్డినేటర్ సాగర్, ప్రసాద్, ఉమర్, కార్మికులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

